

జడ్పీ ఆఫీసు నుంచి ర్యాలీగా వస్తున్న నాలుగో తరగతి ఉద్యోగులు

సమస్యలు పరిష్కరించాలి

■ నాలుగో తరగతి ఉద్యోగుల ర్యాలీ ■ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

హనుమకొండ, జూలై 8 : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నేతలు సోమవారం వరంగల్ అర్బన్ జడ్పీ ఆఫీసు నుంచి ర్యాలీగా కలెక్టరేట్ వరకు వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. 30 సంవత్సరాలుగా తాము పని చేస్తున్నామని, ఉద్యోగోన్నతులు పొందకుండానే ఉద్యోగ విరమణ చేయాల్సి వస్తున్నదని వినతిపత్రంలో పేర్కొన్నారు. తమలో ఉన్నత చదువులు చదువుకున్న వారు ఉన్నా ఉద్యోగోన్నతులు రావడం లేదని, తమ శాఖలో వీఆర్‌వో, వీఆర్‌ఏలను విలీనం చేయడంతో తమకు ప్రమోషన్లలో నష్టం జరుగుతున్నదన్నారు. విద్యార్హతలు కలిగిన వారికి వెంటనే ప్రమోషన్స్ కల్పించాలని, ప్రతి 3 సంవత్సరాలకోసారి ఈ ప్రక్రియ చేపట్టాలని, వీఆర్‌వో, వీఆర్‌ఏలను వెనక్కి తీసుకోవాలని, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని, పార్ట్ టైం స్వీపర్లను ఫుల్ టైం స్వీపర్లుగా గుర్తించాలని, 317 జీవోను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని, ప్రమోషన్స్ ఇచ్చిన తర్వాతనే బదిలీ చేయాలని పేర్కొన్నారు. అలాగే ప్రతి పాఠశాల, మండల పరిషత్ ఆఫీసుల్లో రికార్డు అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, టైపిస్టు పోస్టులను మంజూరు చేయాలని, దామెర, వేలేరు మండలాల్లో ఆఫీస్ సబార్డినేట్లను నియమించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నేరేళ్ల విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి చాగంటి రవి పాల్గొన్నారు.

సోమిడిలో అధ్వానంగా రోడ్లు

ఇబ్బందులు పడుతున్న ప్రజలు

రోడ్డుపై కూరుకుపోయిన ఆటో

కాజీపేట, జూలై 8 : కాజీపేట పట్టణం సోమిడిలోని రోడ్లన్నీ అధ్వానంగా మారాయి. ఆ రోడ్లపై రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలో రెండు నెలల క్రితం తాగునీటి పైప్‌లైన్లు వేసేందుకు కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా రోడ్ల ను తవ్వారు. తవ్విన పైప్‌లైన్ కందకాలను పూడ్చకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వర్షంతో ఆ ప్రాంతమంతా బురదమయంగా మారింది. దీంతో వాహనాలు ఆ గుంతల్లో ఇరుక్కు పోతున్నాయి. బల్దియా పాలకవర్గం, అధికారులు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు చెబుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే రోడ్లకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా వైఎస్ఆర్ జయంతి

హనుమకొండ చౌరస్తా/భీమదేవరపల్లి, జూలై 8 : హనుమకొండలోని కాంగ్రెస్ జిల్లా భవన్‌లో వై ఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి నిర్వహించారు. వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించా రు. ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో మండలాధ్యక్షుడు చిట్టంపల్లి అయిలయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

IN THE COURT OF THE III ADDL JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA
O.S. No. 66 of 2024
Between:
1. MOHAMMED SHIRAZ MUSTAFA
Rep. by through G.P.A. holder MADHIHA MAIMUNA
2. MOHAMMED SHAHBAZ MUSTAFA
Rep. by through G.P.A. holder MADHIHA MAIMUNA
3. FARIHA SHAMAIL
Rep. by through G.P.A. holder HADHIHA MAIMUNA
4. MADIHA MAIMUNA
5. MALIHA ANJUM
Rep. by through G.P.A. holder MADHIHA MAIMUNA
... PLAINTIFFS
And
1. The State of Telangana through the District Collector, Warangal (Urban)
2. To whomsoever it may Concern.
... DEPENDENTS
NOTICE
TO,
TO WHOMSOEVER IT MAY CONCERNED
The general public is hereby informed that the above plaintiffs have filed the above suit for declaration that the plaintiffs are the legal heirs of the deceased Late Mohammed Mustafa Ali, S/o. Mohammad Jaffer Ali (Died on 05-06-2021) and Late Shameem Sultana, W/o. Late Mohammed Mustafa (Died on :07-06-2021) who are plaintiff No.1 to 5 are sons and daughters of the above both deceased parents, Who have died due to Covid-2019. The suit is posted on 23-08-2024, before the above court for filling objections, if any persons have any interest in the matter can appear and file objections either in persons or through an advocate duly instructed before the Hon'ble Court at 10.30 A.M. otherwise the matter will be heard and decided ex-parte.
(By order of the Hon'ble Court)
Sd/- MD. YOUSUF ALI, MD. FAROOQ ALI,
Advocates, H.No.9-2-48/1, Charbouli, Warangal Dist., Cell: 9849226367, 9949226367.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
సర్టిఫికెట్స్ పోయినవి
★కరుణాకర్ పెద్ది, S/o. దివంగత వెంకటయ్య, వ: 47 సం.లు, మెట్కులగూడెం (V), జమ్మికుంట (M), కరీంనగర్ (D), అనునేను తేది: 9-6-2024, ఆదివారం రోజు ఉ. 11:00 గం.లకు కాజీపేట్ నుండి హనుమకొండ బస్టాండ్‌కి ఆటోలో వెళుతున్న క్రమంలో నా బ్యాగులో ఉన్న నా యొక్క పోస్టు గ్రాడ్యుయేట్‌కి సంబంధించిన TC and Bonafide సర్టిఫికెట్స్ మిస్ అయ్యాయి. ఎవరికైనా దొరికితే దయచేసి ఈ నెం. 8886611112 కి కాల్ చేయండి.
NTW-00
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

గ్రీవెన్స్ వినతులు త్వరగా పరిష్కరించాలి

■ కలెక్టర్ ప్రావీణ్య
■ వివిధ సమస్యలపై 119 దరఖాస్తులు

హనుమకొండ, జూలై 8 : గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి స్వీకరించిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. వివిధ సమస్యలపై మొత్తం 119 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టరేట్ అధికారులు తెలిపారు. దరఖాస్తుల్లో ఎక్కువగా రెవెన్యూ, ఆర్‌డీవోలు, ఎంపీడీవోలు, జీడబ్ల్యూఎంసీ, మెప్మా, ఎంజీఎంలకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు. తహసీల్దార్ కార్యాలయాలకు సంబంధించినవి 30, ఆర్‌డీవోలు 23, జీడబ్ల్యూఎంసీ 12, ఎంపీడీవో ఆఫీసులు 11, మెప్మా 5, ఎంజీఎం దవాఖాన 4, సివిల్ సప్లయ్ సంబంధించిన నాలుగు, మిగిలినవి ఇతర ప్రభుత్వ శాఖలకు చెందిన దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు. ఎల్కతుర్తి మండలంలోని దండేపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మించాలని, శ్మశాన వాటికలకు నిధులు కేటాయించి ప్రహరీలు నిర్మించాలని గ్రామస్తుడు, దళితరత్న అవార్డు గ్రహీత ఆర్ సాంబయ్య కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే డయేరియా క్యాంపెయిన్ పోస్టర్లు ఆవిష్కరించారు.

బాధితుల నుంచి విజ్ఞప్తులు తీసుకుంటున్న కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

బల్దియాలో బాధితుల నుంచి వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వ్యవస్థ లేక మురుగునీరు రోడ్లపైకి వస్తోందని, వెంటనే డ్రైనేజీలతో పాటు రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు కమిషనర్‌ను కోరారు. 56వ డివిజన్‌లోని టీఎన్‌జీవోస్ కాలనీలో నిర్మించుకున్న కొత్త గృహాలకు నల్లా కనెక్షన్లు ఇవ్వాలని కాలనీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. 2వ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ నగర్‌లో రోడ్లు, సైడ్ కాల్వలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కనీస వసతులు కల్పించాలని సీపీఎం నాయకులు వినతిపత్రం ఇచ్చారు. కొత్త వాడ మల్లికార్జున దవాఖాన రోడ్డు, పెద్ద మోరీపై స్లాబ్ కూలిపోయే స్థితిలో ఉందని, వెంటనే మరమ్మతు చేయాలని కాలనీవాసులు కోరారు. గ్రీవెన్స్ అనంతరం కమిషనర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గ్రీవెన్స్‌ను సమస్యల పరిష్కార వేదికగా మార్చాలన్నారు. గ్రీవెన్స్‌లో ఎస్ఈలు కృష్ణారావు, సీఎంహెచ్‌వో రాజేశ్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, డీఎఫ్‌వో శంకరలింగం, టీపీఆర్వో రాజేశ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్ : బల్దియా గ్రీవెన్స్‌లో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కమిషనర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. 31వ డివిజన్‌లోని జేఎస్ఎం స్కూల్ ఎదురుగా ఉన్న ఠాగూర్ కాలనీలో సుమారు 150 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, డ్రైనేజీ, రోడ్డు సౌకర్యాలు లేవని కాలనీవాసులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. 64వ డివిజన్ వెస్ట్ సిటీలో డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు రోడ్లపైకి వస్తోందని, వెంటనే డ్రైనేజీలతో పాటు రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు కమిషనర్‌ను కోరారు. 56వ డివిజన్‌లోని టీఎన్‌జీవోస్ కాలనీలో నిర్మించుకున్న కొత్త గృహాలకు నల్లా కనెక్షన్లు ఇవ్వాలని కాలనీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. 2వ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ నగర్‌లో రోడ్లు, సైడ్ కాల్వలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కనీస వసతులు కల్పించాలని సీపీఎం నాయకులు వినతిపత్రం ఇచ్చారు. కొత్త వాడ మల్లికార్జున దవాఖాన రోడ్డు, పెద్ద మోరీపై స్లాబ్ కూలిపోయే స్థితిలో ఉందని, వెంటనే మరమ్మతు చేయాలని కాలనీవాసులు కోరారు. గ్రీవెన్స్ అనంతరం కమిషనర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గ్రీవెన్స్‌ను సమస్యల పరిష్కార వేదికగా మార్చాలన్నారు. గ్రీవెన్స్‌లో ఎస్ఈలు కృష్ణారావు, సీఎంహెచ్‌వో రాజేశ్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, డీఎఫ్‌వో శంకరలింగం, టీపీఆర్వో రాజేశ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని శ్రీసాయి వికాస్ డెవలపర్స్

హనుమకొండ : మడికొండ గ్రామ శివారులోని ధర్మసాగర్ కూడలి జంక్షన్ వద్ద ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే దారి విషయంలో పురపాలక సంఘం నిబంధనలు పాటించని శ్రీ సాయి వికాస్ డెవలపర్స్‌పై చర్యలు తీసుకోవాలని బాధితులు డాక్టర్ కాశెట్టి శ్రీనివాస్, యార్లగడ్డ సతీశ్‌చంద్ర మానస్, పొన్నోజు దయాకర్, పెండ్లి అశోక్ బాబు కలెక్టర్ ప్రావీణ్యను కలిసి ఫిర్యాదు చేశారు. ప్రజలకు ఉపయోగపడే 40ఫీట్ల రోడ్డులో శ్రీ సాయి వికాస్ డెవలపర్స్ గోడ, ప్రవేశ ద్వారం నిర్మించి ముందు, వెనుకాల రెండు గేట్లను ఏర్పాటు చేసి చుట్టూ ఉన్న భూముల వద్దకు వెళ్లకుండా తాళాలు వేసిందని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే మొక్కల సంరక్షణ సాకుతో కాంపౌండ్ వాల్ నిర్మించారని, దేవాదుల కాల్వకు ఆనుకొని ఉన్న రెండు రోడ్లు, జాతీయ రహదారి 163 మడికొండ ఫ్లైఓవర్ దగ్గర సర్వీసు రోడ్లకు రాకపోకలు జరుగకుండా అంతరాయం కల్గిస్తున్నారని ఫిర్యాదులో ప్రస్తావించారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన బాధితులు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సీపీ అంబర్ కిశోర్ ఝా

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ

సుబేదారి, జూలై 8 : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సైబర్ క్రైమ్స్ విభాగం వారియర్లను సూచించారు. సోమవారం హనుమకొండలోని పోలీసు కమిషనరేట్‌లో సైబర్ విభాగం వారియర్లతో సీపీ సమావేశమయ్యారు. టెక్నాలజీ పెరగడంతో సైబర్ నేరాలూ పెరుగుతున్నాయని, వీటిని అరికట్టడానికి సైబర్ క్రైమ్స్ పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరం జరిగినప్పుడు ఎస్‌వోపీ అనుసరించి బాధితుడికి న్యాయం చేయాలని సీపీ ఆదేశించారు. సమావేశంలో అదనపు డీసీపీ రవి, సైబర్ క్రైమ్స్ ఏసీపీ విజయకుమార్, వర్టికల్స్ ఇన్‌చార్జి ఏసీపీ జనార్దన్‌రెడ్డి, సైబర్ క్రైమ్స్ సీఐ రవి, ఎస్సైలు చరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

నర్సింహారావు

మహాత్మ

ప్రభుత్వ ప్లీడర్‌గా నర్సింహారావు

వరంగల్ లీగల్, జూలై 8 : హనుమకొండ జిల్లా ప్రభుత్వ ఇన్‌చార్జి ప్లీడర్‌గా సీనియర్ న్యాయవాది కాకిరాల నర్సింహారావును నియమిస్తూ కలెక్టర్ ప్రావీణ్య సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ప్లీడర్ల నియామకాలను వారం రోజుల క్రితం రద్దు పర్చినందున వీరి నియామకాన్ని కలెక్టర్ చేపట్టారు. నరసింహారావు నియామకంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

స్పెషల్ ప్రభుత్వ ప్లీడర్‌గా మహాత్మ..

హనుమకొండ స్పెషల్ ప్రభుత్వ ఇన్‌చార్జి ప్లీడర్‌గా న్యాయవాది నల్లా మహాత్మను కలెక్టర్ ప్రావీ ణ్య నియమించారు. జిల్లా కోర్టు పరిధిలోని మధ్య వర్తిత్వం చట్టానికి సంబంధిచిన కేసులను వీరు చూస్తారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మూడో రోజుకు చేరిన దీక్ష

హనుమకొండ, జూలై 8 : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారం మూడో రోజుకు చేరుకుంది. అంగన్‌వాడీ టీచర్లకు రూ.2లక్షలు, హెల్పర్‌కు రూ.లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని వీరు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేశ్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ ఉద్యోగులకు నష్టం చేసే జీవో నంబర్ 10ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండకు వచ్చిన మంత్రి సీతక్క కలిసి సమస్యను వివరించగా ఫైలు ప్రాసెస్‌లో ఉందని చెప్పారని, ఇదే విషయాన్ని రెండు నెలల నుంచి చెబుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదని, తక్షణమే కొత్త జీవో విడుదల చేయాలన్నారు. దీక్షలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు మీనా, రజిత, మమత, సరోజన, మణెమ్మ, సుగుణ, విజయమ్మ, రాజమ్మ, కాంతమ్మ, కౌసల్య, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సార్‌లో ప్లేస్‌మెంట్స్ నివేదిక విడుదల

హసన్‌పర్తి, జూలై 8 : అనంతసాగర్ శివారులోని ఎస్సార్ యూనివర్సిటీలో ప్లేస్‌మెంట్స్ నివేదికను వీసీ ప్రొఫెసర్ గార్గ్, రిజిస్ట్రార్ అర్చనారెడ్డి సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భగా వీసీ మాట్లాడుతూ.. కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన యల్లా కృష్ణవేణి పేపాల్ (హైదరాబాద్) కంపెనీలో సంవత్సరానికి రూ.34.4లక్షల ప్యాకేజీతో ఉద్యోగం పొందినట్లు తెలిపారు. ఈ సంవత్సరం విద్యార్థులు సగటున రూ.5.8 లక్షల ప్యాకేజీతో వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందారన్నారు. కళాశాలలో మొత్తం 896 మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందారని చెప్పారు. విద్యార్థులను వీసీ, రిజిస్ట్రార్, డీన్ ఫ్యాకల్టీ మహేశ్, ప్లేస్‌మెంట్స్ డైరెక్టర్ గురు చరణ్‌సింగ్ అభినందించారు.

ప్లేస్‌మెంట్ వివరాలను వెల్లడిస్తున్న వీసీ గార్గ్, రిజిస్ట్రార్ అర్చనారెడ్డి

పీఏసీఎస్‌లను అభివృద్ధి చేయాలి

టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి ■ టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు

సుబేదారి, జూలై 8 : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను కామన్ సర్వీస్ సెంటర్లుగా అభివృద్ధి చేసి ఆర్థికంగా బలోపేతం చేయాలని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు డీసీసీబీ అధికారులు, పీఏసీఎస్ చైర్మన్లు, సిబ్బందికి సూచించారు. సోమవారం నక్కలగుట్టలోని డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో కామన్ సర్వీస్ సెంటర్-ఈ గవర్నెన్స్ సర్వీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పీఏసీఎస్‌లు టెక్నాలజీ అందిపుచ్చుకొని పాన్‌కార్డు, విద్యుత్, నల్లా, గ్యాబ్ బిల్లులు, ఇతర ఆన్‌లైన్ చార్జీలు చెల్లింపు సేవలు కస్టమర్లకు అందించి ఆర్థికంగా సంఘాలను బలోపేతం చేయాలన్నారు. సమావేశంలో బ్యాంకు సీఈవో వజీర్ సుల్తాన్, జనరల్ మేనేజర్ ఉషశ్రీ, డీజీఎం అశోక్, బ్రాంచ్ మేనేజర్లు, సొసైటీ సీఈవోలు పాల్గొన్నారు.

రోడ్డు కిందకు దూసుకెళ్లిన లారీ

కమలాపూర్, జూలై 8 : మండలంలోని ఉప్పల్ గ్రామంలో లారీ డ్రైవర్ అప్రమత్తతతో సోమవారం ప్రమాదం తప్పింది. పరకాల-హుజూరాబాద్ నాలుగు లైన్ల రహదారిపై లారీ కమలాపూర్ వెళ్తుండగా భీంపల్లి క్రాస్ రోడ్డు వైన్స్‌షాపు వద్ద జమ్మికుంట నుంచి కారు ఒకేసారి రోడ్డు మీదకు దూసుకు వచ్చింది. దీంతో డ్రైవర్ లారీని డివైడర్ వైపు తిప్పడంతో రోడ్డు కిందకు దూసుకెళ్లగా, పక్కనే ఉన్న 11కేవీ విద్యుత్ వైర్లు తెగిపోయాయి. లారీ డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి

కోటేశ్వర్ (ఫైల్)

దామెర, జూలై 8 : మండలంలోని పులుకూర్తి గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ సర్వు కోటేశ్వర్ (50) గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు. గ్రామస్తులు, మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. కోటేశ్వర్ ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో ఉన్నాడు. ఈ క్రమంలో ఆయన ఒక్కసారిగా కుప్పకూలడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు చికిత్స కోసం అంబులెన్స్‌లో ఆరెపల్లిలోని ఎన్ఎస్ఆర్-ఆపోలో దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో గుండెపోటుతో మృతి చెందాడు. అతడికి భార్య భాగ్య, కుమార్తె ఉన్నారు. ఆటోడ్రైవర్ మృతిపై మాజీ సర్పంచ్ గోవిందు అశోక్, మాజీ ఎంపీటీసీ గోవిందు సంధ్య-అశోక్, ఆటో యూనియన్ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

చికిత్స పొందుతూ ఒకరు..

మండల కేంద్రానికి చెందిన జినక వెంకటయ్య(55) చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడని ఎస్సై కొంక అశోక్ తెలిపారు. గత నెల 19న తన ఇంట్లో మద్యం అనుకుని గడ్డి మందును తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ వెంకటయ్య మృతి చెందాడు. అతడి కుమారుడు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

'4జీ, 5జీ సర్వీసులను ప్రారంభించాలి'

హనుమకొండ చౌరస్తా, జూలై 8 : సామాన్యుల కోసం తక్కువ ధరతో బీఎస్ఎన్ఎల్ సంస్థ 4జీ, 5జీ సేవలను వెంటనే ప్రారంభించేలా చూడాలని బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ సంపత్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. దేశంలోని 140 కోట్ల ప్రజల ప్రయోజనాల కోసం బీఎస్ఎన్ఎల్ ఉండాల్సిన అవసరం చాలా ఉందన్నారు. జియో, ఎయిర్‌టెల్ సంస్థలు అధిక టారిఫ్ బారి నుంచి ప్రజలను కాపాడడానికి బీఎస్ఎన్ఎల్ సంస్థ కూడా 4జీ, 5జీ సర్వీసులను వెంటనే ప్రారంభించేలా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, సెక్రటరీ శ్రీనివాస్, సంజీవ, సంపత్, బషీర్ అహ్మద్, గట్టుమల్లు, ఆంజనేయులు పాల్గొన్నారు.

సీఐని సస్పెండ్ చేయాలి

జిల్లా కోర్టు ఎదుట న్యాయవాదుల ధర్నా

సుబేదారి, జూలై 8 : న్యాయవాదితో అనుచితంగా ప్రవర్తించిన ఇంతెజార్‌గంజ్ సీఐని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ జిల్లా కోర్టు ఎదుట రోడ్డుపై న్యాయవాదులు ధర్నా నిర్వహించారు. చట్టాన్ని పరిరక్షించే న్యాయవాదిపై సీఐ అనుచితంగా ప్రవర్తించడం సిగ్గు చేటు అని నినాదాలు చేశారు. రోడ్డుపై అరగంట పాటు ధర్నా చేయడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తీగల ప్రదీప్‌గౌడ్ మాట్లాడుతూ.. కాశీబుగ్గ సెంటర్ రోడ్డులో న్యాయవాదితో అనుచితంగా ప్రవర్తించిన సీఐని వెంటనే సస్పెండ్ చేయాలని, లేకపోతే ఆందోళన కొనసాగుతుందని హెచ్చరించారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి హమ్మద్, హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ కార్యదర్శి లాడె రమేశ్ పాల్గొన్నారు.

జిల్లా కోర్టు ఎదుట ధర్నా చేస్తున్న న్యాయవాదులు

హామీలు నెరవేర్చాలి

ఆత్మకూరు, జూలై 8 : బీజేపీ మండల కమిటీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్‌కు రైతు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. బీజేపీ కిసాన్ మోర్చా అధికారి ప్రతినిధి గంకిడి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. రైతు భరోసా కింద ప్రతి ఎకరాకు రూ.15 వేలు అందించాలన్నారు. కౌలు రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. తెలంగాణలో ప్రధాన మంత్రి పంటల బీమా యోజనను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు బలవంతుల రాజు, మాజీ మండలాధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల శ్రీకాంత్‌రెడ్డి, మోర్చా నియోజకవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై దృష్టి పెట్టండి

మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు

సమావేశంలో పాల్గొన్న చైర్‌పర్సన్ అనితా రామకృష్ణ, వైస్ చైర్మన్ విజయపాల్ రెడ్డి

పరకాల, జూలై 8 : పట్టణంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదని, చెత్త సేకరణలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు అధికారులు, చైర్‌పర్సన్ దృష్టికి తీసుకొచ్చారు. పట్టణంలోని నూతన మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ సోదా అనిత-రామకృష్ణ అధ్యక్షతన మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికార పార్టీ, విపక్ష కౌన్సిలర్లు మాట్లాడుతూ.. పట్టణంలో పారిశుధ్య నిర్వహణను అధికారులు పట్టించుకోవడం లేదని, చెత్త సేకరించే స్వచ్ఛ ఆటోలు వార్డులకు రావడం లేదన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్య నిర్వహణ లోపంతో ఇప్పటికే వార్డుల్లో దోమల బెడద ఎక్కువైందని, ఫాగింగ్ చేయడంతో పాటు బ్లీచింగ్ చల్లించాలని సభలో అధికారులను కోరారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పారిశుధ్య నిర్వహణలో జరుగుతున్న లోపాలను సరిదిద్దుకుని పూర్తిస్థాయిలో చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. దోమలు వ్యాప్తి చెందకుండా వెంటనే ఫాగింగ్‌ను చేయిస్తామన్నారు. పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటామన్నారు. కౌన్సిల్ సమావేశంలో ఎజెండాలోని 30 తీర్మానాలను ఏకగ